క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో పైడితల్లి చండీయాగం


చండీయాగం నిర్వహిస్తున్న వేదపండితులు

విజయనగరం టౌన్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి చండీయాగాన్ని మంగళవారం స్థానిక మూడులాంతర్లు వద్దనున్న అమ్మవారి ఆలయ ఆవరణలో శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేదపండితులు దూసి శివప్రసాద్, శంబర కృష్ణలు యాగప్రక్రియను చేపట్టారు. అనంతరం యాగ విశిష్టతను భక్తులకు వివరించారు. యాగంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ


ఆలయ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆలయ అధికారులు

విజయనగరం టౌన్: వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు పైడితల్లి అమ్మవారి దేవస్థానం అధికారులు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు ఉచితంగా మజ్జిగను అందించారు. అమ్మవారి దర్శనం అనంతరం వచ్చే భక్తులు మజ్జిగ సేవించి సేద తీరారు. అనంతరం అన్నదాన సత్రంలో భోజన ఏర్పాట్లను ఆలయ ఈఓ ప్రసాదరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సూపర్ వైజర్ ఏడుకొండలు, మణికంఠ, రమేష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెటింగ్ రంగంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న రమేష్

నెల్లిమర్ల రూరల్: మండలంలోని టెక్కలి సెంచూరియన్ యూనివర్సిటీలో మార్కెటింగ్ వ్యూహాలపై ఎంబీఏ విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఎన్ఆర్ఐ డైరెక్టర్ దర్భిపూడి రమేష్ మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన జ్ఞానాన్ని సమపార్జించుకుంటే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. విద్యార్థులు డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వీసీ పీకే మహంతి, సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ ఈవోకు అభినందన


డిప్యూటీ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణకు సత్కరిస్తున్న విద్యాశాఖ సిబ్బంది

డెంకాడ: నూతనంగా విజయనగరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన డెంకాడ ఎంఈవో–1 కె.వెంకటరమణను ఎంఈవో–2 రాధాకృష్ణ, డెంకాడ మండల కార్యాలయ సిబ్బంది మంగళవారం అభినందనలు తెలిపారు. డిప్యూటీ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణకు దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు చేరువగా తపాలా సేవలు

- పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసరావు


కంటోన్మెంట్ సబ్ పోస్టాఫీస్‌లో అధికారులు, సిబ్బందికి సూచనలిస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్

విజయనగరం టౌన్: ప్రజలకు దగ్గరగా తపాలా సేవలందించే విధంగా ఏర్పాట్లు చేయాలని పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసరావు అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఇటీవల హెడ్ పోస్టాఫీస్‌లో బాధ్యతలు చేపట్టిన ఆయన తొలిసారిగా కంటోన్మెంట్ సబ్ పోస్టాఫీస్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ అందిస్తున్న సేవలపై ప్రజలకు చేరువ చేసే విధంగా చూడాలని కోరారు. స్పీడ్ పోస్ట్, పార్సిల్స్ వచ్చిన రోజునే డెలివరీ అయ్యే విధంగా చేయాలన్నారు. సబ్ పోస్ట్ మాస్టర్ కె.కిశోర్ పట్నాయక్, పోస్టల్ అసిస్టెంట్ ఆచారి, రోజామణి, ప్రశాంత్ పాల్గొన్నారు.

దివ్యాంగుల కోసం శిబిరం రేపు

భోగాపురం: జిల్లా విద్యా శాఖ సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన డెంకాడ మండల పరిషత్ భవిత కేంద్రంలో 3 నుంచి 18 సంవత్సరాల మధ్య ఉన్న దివ్యాంగులకు రోలేటర్, వీల్‌చైర్, వినికిడి యంత్ర పరికరాలను పంపిణీ చేసేందుకు కృత్రిమ అవయవాలు తయారీ కేంద్రం (అలిమేకో) వారి సహాయంతో వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓలు రమణమూర్తి, చంద్రమౌళి మంగళవారం తెలిపారు.

18 నుంచి నామినేషన్ల స్వీకరణ

- అభ్యర్థితో కలిసి ఐదుగురికి మాత్రమే అనుమతి
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి


మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విజయనగరం అర్బన్: ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 18వ తేదీన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, ఆ రోజు నుంచి నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ నెల 25 వరకు నామినేషన్లు దాఖలు, 26న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణకు 29వ తేదీ గడువుగా ఉందన్నారు. మే 13న పోలింగ్ జరుగుతుందని, జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. నామినేషన్లు దాఖలకు 13 రకాల డాక్యుమెంట్లను తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలను వివరించారు. డాక్యుమెంట్లు సక్రమంగా ఉంటే నామినేషన్లను అనుమతించడం జరుగుతుందన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గం కోసం ఫారం–2ఏ, అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఫారం–2బీ సమర్పించాలని నోటిఫైడ్ తేదీలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు గరిష్ఠంగా 4సెట్ల నామినేషన్ దాఖలు చేయవచ్చన్నారు. 2 కంటే ఎక్కువ నియోజకవర్గాల నుండి అభ్యర్థులు నామినేషన్లను ఫైల్ చేయడం కుదరదని స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలు సమయంలో 100 మీటర్ల పరిధిలో గరిష్ఠంగా 3 వాహనాలు అనుమతించబడతాయని, ఐదుగురు (అభ్యర్థితో సహా) ఆర్ఓ ఆఫీస్‌లోకి ప్రవేశించవచ్చన్నారు. నామినేషన్ స్వీకరణకు సంబంధించి ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అభ్యర్థి నామినేషన్ వేసిన దగ్గర నుంచీ ఖర్చు అతని ఖాతాలో లెక్కించడం జరుగుతుందని చెప్పారు. పత్రికల్లో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్తలను అభ్యర్థి ఖాతాలో లెక్కించడం జరుగుతుందని అన్నారు. జిల్లాకు ఎన్నికల పరిశీలకులు వస్తున్నారని, వారి వివరాలను పత్రికల ద్వారా తెలియజేస్తామని, ఎన్నికల ఫిర్యాదులను వారికి చెప్పవచ్చని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డీఆర్ఓ అనిత, వైఎస్సార్‌సీపీ నుంచి రొంగలి పోతన్న, బీఎస్పీ నుండి సోములు, ఐఎన్‌సీ నుంచి రమేష్‌కుమార్, టీడీపీ నుంచి నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

‘పార్టీ విజయానికి సైనికుల్లా పని చేద్దాం’


సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వర్ కౌశిక్, ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేద్దామని జిల్లా యువజన విభాగం నాయకులు జి.ఈశ్వర్‌కౌశిక్, విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో కోరుకొండ గ్రామంలో వైఎస్సార్ యువజన విభాగం కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అలాగే సచివాలయ వ్యవస్థతో యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ ప్రభుత్వానిదేనన్నారు. విద్యా, వైద్య రంగాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, తద్వారా ప్రజలకు జరుగుతున్న మేలును వివరించాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు, వారికి వంతపాడుతున్న ఎల్లో మీడియా దుర్మార్గపు, అసత్యపు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు వారి కార్యకర్తలను దాడులకు ఉసిగొల్పుతున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, యుజవన విభాగం నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్, పార్టీ సీనియర్ నాయకులు లగుడు శివాజీ, సర్పంచ్ మైలపల్లి శంకర్, విజయనగరం మండల యువజన విభాగం అధ్యక్షుడు కోరాడ రవికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసరావు, యువజన విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి... మరింత అభివృద్ధి చేస్తా..

- ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- నగరంలోని 4వ వార్డుల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం


ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ పూల్‌బాగ్ మంగళవీధి కాలనీ నుంచి నిర్వహించిన ప్రచారంలో కోలగట్లతో పాటు నగర మేయర్ వి.వి జయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఓట్ ఫర్ ఫ్యాన్ పేరిట ముద్రించిన కరపత్రాలను అందజేశారు. నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తూ సేవ చేసిన వీరభద్రస్వామిని ఎమ్మెల్యేగా, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన నగర సుందరీకరణ, రోడ్లు, కాలువలు, విద్యుత్ లైట్లు, చెరువుల అభివృద్ధి, పార్కుల అభివృద్ధి గతంలో ఎవరు చేయని విధంగా వీరభద్ర స్వామి చేశారన్నారు. మళ్లీ వైఎస్సార్‌సీపీ పాలన వస్తే అన్ని రంగాలతో పాటు అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు, 5వ డివిజన్ కార్పొరేటర్ గాదం మురళి, 4వ డివిజన్ ఎలక్షన్ ఇన్‌చార్జి గదుల సత్యలత, యువజన విభాగం అధ్యక్షుడు ధనరాజ్, పార్టీ నాయకులు కేవీపీ రాజులతో పాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రెయిన్‌స్ట్రోక్ బాధితులను మూడు గంటల్లో ఆస్పత్రికి చేర్చాలి

- న్యూరో సర్జన్ డాక్టర్ శంకరరావు


కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ శంకరరావు

విజయనగరం ఫోర్ట్: బ్రెయిన్ స్ట్రోక్ బాధితులను మూడు గంటల్లో ఆస్పత్రికి చేర్చితే మెరుగైన ఫలితాలు అందించవచ్చునని న్యూరో సర్జన్ రెడ్డి శంకరరావు తెలిపారు. స్థానిక కాస్వి హాస్పటల్‌లో గ్రామీణ వైద్యులకు మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. టైం టూ బ్రెయిన్ అనే సూత్రాన్ని పాటిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఎం.డి మోపాడ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ వివేక్, గ్రామీణ వైద్యుల సంఘం జోనల్ అధ్యక్షుడు జంగం జోష్, జిల్లా అధ్యక్షుడు గద్దె చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి


ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ మేయర్ శ్రావణికి మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న ద్వారపూడి గ్రామ మహిళలు

- ద్వారపూడి ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి, బెల్లాన చంద్రశేఖర్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజయనగరం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి ద్వారపూడి గ్రామ ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం నియోజకవర్గంలోని ద్వారపూడి గ్రామంలో పర్యటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ మేయర్ శ్రావణి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించగా మహిళలు మంగళహారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల 10 నెలల కాలంలో సంక్షేమం, అభివృద్ధే అజెండాగా, అవినీతి రహితంగా పాలన సాగించారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. గ్రామ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు ప్రజల గడప వద్దకే చేరుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా, లంచాలకు తావులేకుండా, అర్హులైన లబ్ధిదారులకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ నడిపేన శోభార్గవి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు డోల మన్మధకుమార్, డివిజన్ కార్పొరేటర్లు తొగురోతు సంధ్యారాణి, తాళ్లపూడి సంతోష్‌కుమారి, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు బూడి ప్రవీణ్, వెంపడాపు ఈశ్వరరావు, జామి కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఉపకరణాల ఎంపికకు శిబిరం రేపు

డెంకాడ: మండల కార్యాలయ ఆవరణంలో ఉన్న మండల భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావంతులకు ఈ నెల 18న ఉపకరణాల ఎంపికకు వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్టు ఎంఈవోలు కేవీ రమణ, సీహెచ్ రాధాకృష్ణ మంగళవారం తెలిపారు. సమగ్రశిక్ష, విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరానికి డెంకాడ మండలంతో పాటు నెల్లిమర్ల, పూసపాటిరేగ, భోగాపురం, విజయనగరం మండలాల నుంచి 3 నుంచి 18 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న విభిన్న ప్రతిభావంతులు హాజరు కావాలని కోరారు. వినికిడి లోపం, సెరిబ్రల్ పాల్సీ లోపం ఉన్న పిల్లలు హాజరు కావాలని కోరారు. శిబిరానికి వచ్చే వారుఆ ధార్ కార్డు, రేషన్‌కార్డు, సదరం సర్టిఫికెట్ జిరాక్స్‌లు, 2 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తేవాలన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం రేపు

విజయనగరం ఫోర్ట్: విద్యుత్ మరమ్మతుల నిమిత్తం నగరంలోని, మండలంలోని పలు ప్రాంతాలకు, గ్రామాలకు ఈ నెల 18న విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ పూడి హరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు బియ్యలపేట, నౌబుల్ నగర్, వసంతి నగర్, ఎస్‌విన్ నగర్, కమలనగర్, పద్మావతి నగర్‌కు, ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అయ్యన్నపేట, పాల్‌నగర్, దుప్పాడ, చిల్లపేట, జొన్నవలస, రాకోడు, పినవేమలి, సారిక, కోరుకొండ, కోరుకొండపాలేం , కోరుకొండ కొత్తూరు, దత్తాగార్డెన్, ద్వారపూడి, గుంకలాం, రామవరంకు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ముడిదాం, సుంకరపేట, మలిచర్ల, చెల్లూరు, అంబటి వలస, బడ్డుకొండపేట, గొల్లలపేట, కోరాడపేట, చాకలిపేట, కొత్తకాపు పేట, కెవిఆర్ ఎస్టేట్, గుండాలపేట గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

హోంగార్డ్‌కు ఆత్మీయ వీడ్కోలు


హోంగార్డును భరికను సత్కరిస్తున్న ఎస్పీ ఎం.దీపిక

విజయనగరం క్రైమ్: పోలీస్ శాఖలో బాధ్యతాయుతంగా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డు కర్రిక భరికను ఎస్పీ ఎం.దీపిక మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. 23 ఏళ్ల పాటూ విశాఖ స్టీల్ ప్లాంట్‌లో డిప్యుటేషన్‌పై ఎటువంటి రిమార్కులు లేకుండా నిస్వార్థంగా సేవలందించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకువచ్చారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబంతో గడిపే విధంగా చూసుకోవాలని, సమాజానికి మంచి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ మండా జావలి అల్ఫాన్స్, ఏఆర్ డీఎస్పీ యూనివర్స్, ఆర్ఐ ఎస్.గోపాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బడ్డుకొండకు మద్దతుగా టోల్‌గేట్ కార్మికులు


ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడును కలిసి మద్దతు ప్రకటిస్తున్న టోల్‌గేట్ కార్మికులు

డెంకాడ: వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడుకు నాతవలస టోల్ గేట్ కార్మికులు మద్దతు ప్రకటించారు. టోల్‌గేట్ సంఘం నాయకుడు కర్రోతు శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం మోపాడలోని బడ్డుకొండ అప్పలనాయుడు నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. నాతవలస టోల్‌గేట్ కార్మికులకు అండగా నిలిచిన మీకు, వైఎస్సార్‌సీపీ విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌కు సార్వత్రిక ఎన్నికల్లో మద్దతుగా నిలిచి విజయానికి మా వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడుకు టోల్‌గేట్ కార్మికులు తెలిపారు.

అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన


అగ్నిప్రమాదాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ అధికారులు

విజయనగరం క్రైమ్: అగ్నిప్రమాదాలను నివారించడంలో విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జోన్‌వన్ రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో సుమారు వందమంది విద్యార్థులకు ఆస్పత్రుల్లో జరిగే అగ్నిప్రమాదాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా చూపించారు. అదే విధంగా ప్రమాదాలు సంభవించే సమయంలో నివారణ చర్యలు ఏ విధంగా చేపట్టాలో వివరించడంతో పాటూ డెమో చేసి చూపించారు. కార్యక్రమంలో ఆర్ఎఫ్ఓ తిరుమల ప్రసాద్, డీఎఫ్ఓ రామ్‌ప్రకాష్, ఏడీఎఫ్ వి.సోమేశ్వరరావు, డాక్టర్ తిరుమల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఎన్నికల నియమావళి


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ మల్లయ్యనాయుడు

విజయనగరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేసే బాధ్యత ప్లానింగ్ కార్యదర్శులదేనని విజయనగరం కార్పొరేషన్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో నగరంలోని సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి నగరంలో ఎటువంటి అనుమతులు లేని ప్రకటనలు ప్రచురించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసేంత వరకు ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం కూడదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ప్రకటనల బోర్డులు ఏర్పాటు చేస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఏడాది కాలానికి సంబంధించి పూర్తి పన్ను మొత్తాన్ని ఈ నెలాఖరులోగా చెల్లించే వారికి కల్పించే 5 శాతం రాయితీపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో సిటీ ప్లానర్‌లు మధుసూధనరావు, అమ్మాజీరావు, ఆర్వో శ్రీనివాసరావు , సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన


కోలాటంలో మహిళలు

విజయనగరం టౌన్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారు ఆలయం ఆవరణలో మంగళవారం రాత్రి నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమం ఆకట్టుకుంది. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ డీవీవీ ప్రసాదరావు నేత్రత్వంలో ప్రతీ మంగళవారం రాత్రి ఆలయం ఆవరణలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన శ్రీ పైడిమాంబ కోలాట బృందం చేపట్టిన ప్రదర్శన ఆద్యంతం భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. అనంతరం ఆలయ అధికారులు వారిని దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పైడిమాంబ కళాపీఠం వ్యవస్థాపకుడు ఆర్.సూర్యపాత్రో, సూపర్‌వైజర్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

బడ్డుకొండపై వెల్లువెత్తిన అభిమానం


ఎమ్మెల్యే అప్పలనాయుడుకు గజమాల వేస్తున్న సిహెచ్.అగ్రహారం గ్రామస్తులు

- మళ్లీ అవకాశం ఇవ్వండి...
- ఎమ్మెల్యే బడ్డుకొండ

పూసపాటిరేగ: నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుకు పూసపాటిరేగ మండలం చోడమ్మ అగ్రహారం గ్రామస్తులు కోలాటాలు, గజమాలలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. అడుగడుగున పూలవర్షం కురిపిస్తూ క్రేన్‌తో గజమాలలు వేసి గ్రామంలోకి ఆహ్వానించారు. మండలంలోని చోడమ్మఅగ్రహారంలో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు వర్తింపజేశామన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే జగనన్నతోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందేలా చేస్తున్నామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీయేనని స్పష్టం చేశారు. జన బలం ఉన్న జగనన్నను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలోని అన్ని పార్టీలు కూటమిగా జతకట్టాయని అన్నారు. ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనువాసురావు, మహంతి జనార్ధనరావు, అల్లాడ రమేష్, ఎస్.సత్యనారాయణరాజు, కొత్తకోట శ్రీరాములు, నల్ల అప్పలరాజు, వాల్లె జయరాం, బొల్లు రమేష్, ఎల్.రాజారావు, దాడిశెట్టి త్రినాధరావు, బర్రి చినఅప్పన్న, గుజ్జు సురేష్ రెడ్డి, పైడి మధు, రౌతు శ్రీరాంమూర్తి, దేశెట్టి గణేష్, కోట్ల రఘు, మొంగం నాగబాబు, చాపల సత్తిబాబు, కాంతాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అందరి వాడు సీఎం జగన్


గుణుపూరుపేట ప్రచారలో ఐటీవింగ్ ఇన్‌చార్జ్ మణిదీప్, ఎంపీపీ వాసుదేవరావు, ప్రదీప్ తదితరులు

డెంకాడ: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైఎస్సార్‌సీపీ జోన్–2 జోనల్ ఐటీ వింగ్ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, యువనాయకుడు బడ్డుకొండ ప్రదీప్ అన్నారు. మండలంలోని గుణుపూరుపేట గ్రామంలో వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ లకు మద్దతుగా మంగళవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. వీటిలో ఎలాంటి వివక్షకు, వివాదానికి, అక్రమాలకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే డబ్బులు జమ చేశారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, సర్పంచ్ పైల ముత్యాల్యారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బడుకొండ రామ్మోహన్‌నాయుడు(చిన్న), బడుకొండ రామునాయుడు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతిగృహ విద్యార్థినికి అభినందనలు


నీట్ మెటీరియల్‌ను అందజేస్తున్న వసతిగృహ సంక్షేమాధికారిణి

నెల్లిమర్ల: స్థానిక బీసీ బాలిక వసతిగృహం విద్యార్థిని లలితను సంక్షేమాధికారిణి మంగళవారం అభినందించారు. లలిత ప్రథమ ఇంటర్ పరీక్షల ఫలితాల్లో బైపీసీలో 435 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయస్థానం సాధించినందుకుగాను వసతిగృహం సంక్షేమాధికారిణి జి.కృష్ణవేణి అభినందించారు. నీట్ పరీక్షకు సంబంధించిన మెటీరియల్‌ను అందజేశారు. విద్యార్థి లలిత స్థానిక సీకెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతుంది. స్వగ్రామం జియ్యమ్మవలస మండలం కన్నపుదొరవలస గ్రామం. తల్లిదండ్రులు సుశీల, సంగమేష్ భవన నిర్మాణ కూలీలు. కార్యక్రమంలో వసతిగృహ సిబ్బంది పాల్గొన్నారు.